క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

చిట్యాల: చిట్యాల–మునుగోడు రూట్ ప్యాసింజర్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తుల జనార్దన్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా పామనగుళ్ల బుచ్చిరాములు, కోశాధికారిగా దొడ్డి శ్యామ్, కార్యదర్శిగా బత్తుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా భగవంతు, ప్రచార కార్యదర్శిగా రామ్, కార్యవర్గ సభ్యులుగా చిర్రగోని నర్సింహ, జోగు లింగస్వామి, బైరు భిక్షం, గంజి శేఖర్, జక్కల వెంకన్నలు ఎన్నికయ్యారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి వెంకన్న గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయితగోని వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో జోలం నరేందర్, నరేశ్, రామలింగయ్య, జంగిలి సైదులు, నవీన్, నరేశ్, రెడ్డిపోయిన విజయేందర్, మట్టిపల్లి లింగస్వామి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, భూపతి ఉపేందర్, రాగి దావీద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



విద్యార్థినికి మెమోంటో అందజేస్తున్న డీఈఓ

తిప్పర్తి : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈఓ భిక్షపతి అన్నారు. గురువారం రాత్రి తిప్పర్తి మండల కేంద్రంలోని గౌతమ్ హైస్కూల్‌లో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం పలువురు విద్యార్థులకు డీఈఓ మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో గౌతమ్ గ్రూప్ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఎంఈఓ నర్సింహనాయక్, ప్రిన్సిపాల్ అజాజ్, ఉపాధ్యాయులు భిక్షమాచారి, ఫయాజ్, కవిత, అస్రా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ గ్రామ శివారులో శ్రీ నీలకంఠ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారం రథోత్సవం నిర్వహించారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు గిరి, ఎంపీడీఓ మునయ్య, నాయకులు వెన్నమనేని రవీందర్ రావు, మేతరి యాదయ్య, చిట్యాల రంగారెడ్డి, జంగిలి రవి, మాదగోని శ్రీనివాస్, బండి హన్మంతు, మహేష్, గ్యార వెంకటేష్, ఊరిపక్క మహేందర్, వల్లపు భాస్కర్, సిలువేరు యాదయ్య పాల్గొన్నారు.

నేడు శ్రీ కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

చిట్యాల: పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయ వార్షికోత్సవం శనివారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, అమ్మవారికి క్షీరాభిషేకం, గణపతి పూజ, స్వస్తి వాచనం, మంటపారాధన, అనంతరం వార్షిక మహోత్సవ ప్రత్యేక పూజలు, దుర్గా హోమం నిర్వహిస్తారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పిస్తారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు.

ఆనందోత్సాహాలతో హోలి వేడుకలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో శుక్రవారం హోలి వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా ఒకరిపైఒకరు రంగులు చల్లుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నల్లగొండ : హోలి వేడుకల్లో పాల్గొన్న మహిళలు



రంగులు పూసుకుంటున్న కలెక్టర్, ఎస్పీ దంపతులు



రంగులు పూసుకుంటున్న ఎస్పీ సతీమణి, ఏఎస్పీ



ఎన్జీ కాలేజీ సమీపంలో..



ఎన్జీ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



డ్రమ్స్ వాయిస్తున్న మహిళా పోలీసులు



హోలి వేడుకలు జరుపుకుంటున్న కలెక్టర్ తదితరులు



నల్లగొండ క్లబ్‌లో..



నల్లగొండ పట్టణంలోని పద్మావతి కాలనీలో..



రామగిరిలో సెల్ఫీ దిగుతున్న యువతులు

నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో..



తిప్పర్తి : అంతయ్యగూడెం పరిధిలోని గొల్లగూడెంలో..



నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో..



నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ పార్కులో..



నల్లగొండ టూటౌన్: హోలి వేడుకల్లో పాల్గొన్న చాడ కిషన్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్: హోలి వేడుకల్లో పాల్గొన్న భూపాల్‌రెడ్డి



తిప్పర్తి : పజ్జూరులో ..



కనగల్ : దర్వేశిపురంలో హోలి వేడుకల్లో పాల్గొన్న యువకులు



నకిరేకల్ : వేడుకల్లో కాంగ్రెస్ నేత దైద రవీందర్



వెలిమినేడులో వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



కట్టంగూర్ : హోలి ఆడుతున్న మాజీ జెడ్పీటీసీ బలరాంయాదవ్



నార్కట్‌పల్లి : సంబరాల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి



చిట్యాల : హోలి వేడుకల్లో పాల్గొన్న కూరగాయల వ్యాపారులు



శాలిగౌరారంలో..



కేతేపల్లి: చెర్కుపల్లిలో ..



కేతేపల్లి: గుడివాడలో ..



నాంపల్లి : హోలి వేడుకల్లో పాల్గొన్న యువకులు



నల్లగొండలోని ఆర్టీసీ కాలనీలో వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



నల్లగొండ పట్టణంలోని దుప్పలపల్లి రోడ్డులో..



నార్కట్‌పల్లి : గోపలాయపల్లిలో వేడుకల్లో పాల్గొన్న మహిళలు

పంచాంగం ఆవిష్కరణ



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న అర్చకులు

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలోని శ్రీపార్వతీ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వావిలాల పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటరామశర్మ ముఖ్య అతిథిగా హాజరై పంచాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వావిలాల వేణునాథశర్మ, రామలింగయ్యశర్మ, వెంకటేశ్వరశర్మ, ప్రశాంత్‌శర్మ, లక్ష్మీనర్సయ్యశర్మ, తల్పసాయిశాస్త్రీ, శేషభట్టర్ నర్సింహాచార్యులు, రత్నమాచార్యులు, లక్ష్మీప్రసాద్, నాగ ఫణిశర్మ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో మంటలు

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు (శివనేనిగూడెం) డంపింగ్‌యార్డులో శుక్రవారం రాత్రి ఆకస్మాత్తుగా మంటలు లేచాయి. డంపింగ్ యార్డులోని చెత్తకు నిప్పంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలతోపాటు విపరీతమైన పొగలు రావడంతో ఆందోళన చెందిన ఆ వార్డు ప్రజలు రామన్నపేటలోని ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు.

నియామక పత్రం అందజేత



నియామకపత్రం అందుకుంటున్న రూపేంద్ర

నల్లగొండ: తెలంగాణ రాష్ట్ర ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్లగొండకు చెందిన గందం రూపేంద్ర, జాయింట్ సెక్రటరీగా సామల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. వారికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ శుక్రవారం హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందజేశారు.

వైభవంగా శ్రీ కృష్ణుడి కల్యాణోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో గల శ్రీ కృష్ణ మందిరంలో శుక్రవారం పాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీ కృష్ణ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అందంగా అలంకరించిన కల్యాణ మండపంలో రుక్మిణీ సమేత శ్రీ కృష్ణుడి ఉత్సవ విగ్రహాలకు కల్యాణోత్సవాన్ని అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులు కృష్ణ హోమం, కృష్ణ భజనలు శారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం హోలీ వేడుకలను శ్రీ కృష్ణ భక్తులు నిర్వహించుకున్నారు. పలు గ్రామాల భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ వ్యవస్థాపకుడు పామనగుళ్ల వెంకటేశ్వర్లు, వెంకట్, హరి, రాజేంద్ర, అమర్, ప్రదీప్, సందీప్, రఘు, జలంధర్, శివస్వామి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం: ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ఇటుకులపహాడ్, వల్లాల గ్రామపంచాయతీ పరిధిలోని జోలంవారిగూడెంలలో శుక్రవారం వారు పర్యటించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో సీఆర్ఆర్ నిధులు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పంచాయతీరాజ్ శాఖకు చెందిన 5 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలపడమే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత బీఆర్‌ఎస్ పాలకులు 10 సంవత్సరాలు రోడ్లను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. కార్యక్రమంలో శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నరిగె నర్సింహ, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, నూక కిరణ్‌కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కార్యదర్శి గూని వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ కొండయ్య, ఏఈ భరత్‌చంద్ర, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు అల్లి సైదులు, షేక్ ఇంతియాజ్, చైతన్య రెడ్డి, ఫయాజ్, రామచంద్రయ్య, అవిలయ్య, నరేశ్, రామలింగయ్య, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్

బోరు, మోటార్ ఏర్పాటు

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామంలో మంచి నీటి సమస్య పరిష్కారానికి ఎస్‌డీఎఫ్ నిధులు ద్వారా శుక్రవారం నూతన బోరుతోపాటు మోటారు ఏర్పాటు చేశారు. వేసవి కాలం కావడంతో ఆ గ్రామ ప్రజలకు సరిపడా నీరు అందకపోవడంతో తమ గ్రామంలో బోరు వేయించాలని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బోరు వేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మందుల బీరప్ప, గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, పాపయ్య, రమణారెడ్డి, పెద్దులు, యాద య్య, భిక్షమయ్య, పరమేష్, నర్సింహ, వెంకన్న, సందీప్, రామలింగం,మల్లేష్, సైదులు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి



మునుగోడు : సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నకిరేకల్ : సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని శాసన సభ బడ్జెట్ సమావేశాల నుంచి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ నకిరేకల్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ మాట్లాడుతూ జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, ఏడుకొండలు, చెరుకు వెంకటాద్రి, బొడ్డు వెంకన్న, రమేష్, మేకల దేవయ్య, జెరిపోతుల అంజయ్య, చౌగోని శంకర్, వంటిపాక సుందర్, గిద్దె అంజయ్య, మండలం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సస్పెండ్ చేయడం సరికాదు

మునుగోడు: ప్రజల సమస్యలను, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం సరైంది కాదని బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ మందుల సత్యం అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి హాజరు కాకుండా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మునుగోడులో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తోందని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పగిళ్ల సతీష్, ఈద శరత్‌బాబు, మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, మాదరబోయిన పరమేష్, బోయ లింగస్వామి, యడవల్లి సురేష్, దోటి కరుణాకర్, ఐతగోని విజయ్‌గౌడ్, సింగం సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వేణుగోపాలస్వామి కల్యాణం

కనగల్: మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. కనగల్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఒడి బియ్యం పోసి కానుకలు సమర్పించుకున్నారు. కల్యాణానికి ఆలయ ధర్మకర్తలు అక్కెనపల్లి తిరుమల్‌నాథ్, డాక్టర్ శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, శ్రీనివాస్ చక్రవర్తి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచులు నర్సింగ్ సునీత కృష్ణయ్యగౌడ్, నర్సింగ్ లలితశ్రీనివాస్‌గౌడ్, చిట్ల లింగయ్యగౌడ్, పందుల గోపాల్, వేముల పుష్పలత నరహరి, కనగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, నాయకులు నర్సింగ్ మురళిరాధిక, బెజవాడ శ్రీహరి, మట్టపల్లి వెంకన్న, ఒట్టె శంకర్, నర్సింగ్ లలిత, మన్మథ, నర్సింగ్ మధు, రాయల శ్రవణ్, నక్కల అశోక్, నర్సింగ్ వెంకన్న, ఓరుగంటి శంకరయ్య, దత్తయ్య ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు